క్లుప్తంగా

ఆర్థికసాయం

సాక్షి ఎఫెక్ట్..

కడెం: మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామానికి చెందిన నాంపెల్లి మల్లేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితమయ్యాడు. అతడి దీన గాథను వివరిస్తూ సాక్షిలో మే20న 'నాకొడుకును కాపాడండి'అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి దాతలు స్పందిస్తున్నారు. శుక్రవారం ఖానాపూర్ మండలం గోసంపల్లెకు చెందిన కొండెరి దినేశ్.. బాధితుడికి రూ.ఐదువేల సాయం అందించారు. రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

ఆలయంలో 'ఏలేటి' పూజలు

నర్సాపూర్(జి):మండలంలోని రాంపూర్ గ్రామంలోని భీమన్న ఆలయంలో శుక్రవారం నిర్మల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని నాయక్‌పోడ్ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు. రాంపూర్ సర్పంచ్ గోవింద్‌రెడ్డి, ఉపసర్పంచ్ గోవర్ధన్, దిలావర్‌పూర్ సర్పంచ్ వీరేశ్‌కుమార్, బీజేపీ మండలాధ్యక్షుడు ఠాకూర్ అర్జున్ సింగ్, సాయన్న, ముత్యంరెడ్డి, ప్రశాంత్, మహిపాల్, మహేశ్, ఆనంద్ పాల్గొన్నారు.

కార్మికులకు వైద్య శిబిరం

కడెం: మండలంలోని కొత్తమద్దిపడగ గ్రామంలో శుక్రవారం సీఎస్సీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రూ.15 వేల విలువైన 55 రకాల వైద్యపరీక్షలు ఉచితంగా చేసినట్లు సిబ్బంది పేర్కొన్నారు. సర్పంచ్ రాజమణి, శ్రీకాంత్, ఇందూర్ నేత తదితరులున్నారు.

ఏకరూప దుస్తులు పంపిణీ

కుంటాల: మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు 2023–24 విద్యా సంవత్సరానికి శుక్రవారం ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థులకు త్వరలో పాఠ్యపుస్తకాలను అందిస్తామని హెచ్‌ఎం గంగాధర్ పేర్కొన్నారు. ఎస్‌ఎంసీ చైర్మన్ శంకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హిందూ సామ్రాజ్య దినోత్సవం

భైంసాటౌన్: పట్టణంలోని నిర్మల్ చౌరస్తాలో హిందూవాహిని మహిళ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హిందూ సామ్రాజ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు చింతపండు మహేశ్ ఆధ్వర్యంలో ధ్వజావిష్కరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హిందూవాహిని నాయకులు, మహిళా విభాగ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాకాల సేవలు అభినందనీయం



అంబలి పోస్తున్న ఎస్పీ ప్రవీణ్‌కుమార్

నిర్మల్‌టౌన్: పాకాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎస్పీ సీహెచ్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ వద్ద పాకాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ రాంచందర్ ఏర్పాటు చేసిన ఉచిత అంబలి కేంద్రాన్ని శుక్రవారం ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా పలువురికి అంబలి పంపిణీ చేశారు. ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై రాజశేఖర్ తదితరులున్నారు.

ఉత్తమ పోలీసులకు ప్రశంస



పతకాలు అందుకున్న పోలీసులు

నిర్మల్‌టౌన్: ఉత్తమ సేవలు అందిస్తున్న జిల్లా పోలీసులకు శుక్రవారం ప్రశంసా పత్రాలు అందించారు. ఈ పతకాలను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రదానం చేశారు.

మొలకెత్తిన ధాన్యం



కుంటాల: కుంటాలకు చెందిన అయిటి నందు తన ధాన్యం పంటను పీఏసీఎస్ కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చాడు. 95 క్వింటాళ్ల ధాన్యాన్ని అధికారులు తూకం వేశారు. లారీలు రాకపోవడంతో కేంద్రంలోనే బస్తాలు ఉండిపోయాయి. ఇటీవల కురిసిన వర్షంతో బస్తాలు తడిశాయి. శుక్రవారం బస్తాలను చూడగా ధాన్యం మొలకలు వచ్చాయి. ఆరబెట్టాలని నిర్వాహకులు సూచించడంతో విధిలేని పరిస్థితిలో పంట ఆరబెట్టాడు.

తెలంగాణ ఆవిర్భావ సంబురాలు

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్తు కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసి, జాతీయ గీతం ఆలపించారు. ఖానాపూర్‌లో ఎమ్మెల్యే రేఖానాయక్, భైంసాలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి జెండా ఎగురవేశారు. రాష్ట్ర సాధనలో అమరులైన వారికి నివాళులర్పించారు. వారి పోరాటం గుర్తు చేసుకున్నారు. వేడుకల్లో అధికారులు, నాయకులు పాల్గొన్నారు. - సాక్షి, నెట్‌వర్క్



ఖానాపూర్‌లో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్



దిలావర్‌పూర్ కేజీబీవీలో జెండా వందనం



కడెంలో జెండావిష్కరణ చేస్తున్న బీఆర్‌ఎస్ నేత చంద్రశేఖర్



లక్ష్మణచాంద: జెండావందనం చేస్తున్న ఎంపీపీ పద్మ, తదితరులు



కుభీర్ పంచాయతీలో జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ మీరా



భైంసాలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



ముధోల్‌లో ఎంపీపీ అయేషా అఫ్రోజ్‌ఖాన్, అధికారులు



కుంటాలలో జెండా వందనం చేస్తున్న అధికారులు, నేతలు



సోన్‌లో జెండావిష్కరణ చేస్తున్న ఎంపీపీ మానసరెడ్డి



సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో..



దస్తురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో..



లోకేశ్వరంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ లలిత



తానూరులో జెండావిష్కరణలో వైస్ ఎంపీపీ చంద్రకాంత్



భైంసాలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ కల్పన

వీవోఏల సమ్మె విరమణ

ఖానాపూర్: తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె తాత్కాలికంగా విరమిస్తున్నామని మండలంలోని వీవోఏలు తెలిపారు. శుక్రవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. తిరిగి విధుల్లో చేరుతామని వీవోఏలు తెలిపారు. అధ్యక్షురాలు లావణ్య, రవీందర్, గంగాధర్ తదితరులున్నారు.

కూలీలకు పండ్ల రసాలు

లక్ష్మణచాంద: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండా ఆవిష్కరించారు. మండలంలోని మల్లాపూర్‌లో ఉపాధి పనుల వద్దకు వెళ్లి కూలీలకు డీసీసీబీ చైర్మన్ రఘునందన్‌రెడి బీఆర్‌ఎస్ ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం కూలీలకు పండ్లు, పండ్ల రసాలు అందించారు. వారి వెంట జెడ్పీటీసీ రాజేశ్వర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరాజు, రమేశ్, చామన్‌పెల్లి సర్పంచ్ గంగాధర్ నాయకులు తదితరులున్నారు.

సేవకులకు సన్మానం

కుభీర్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం దశాబ్ది ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో సామాజిక సేవ చేస్తున్న అంజనేయులు, పి.పిరాజిని తహసీల్దార్ విశ్వంభర్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ తూము.లక్ష్మిబాయి, జెడ్పీటీసీ అల్కాతాయి, బీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, మండల ఉపాధ్యక్షులు మోహినొద్దిన్, అనిల్, గంగాచరణ్ తదితరులు ఉన్నారు.

'అంబేద్కర్‌ను గౌరవించకపోవడం సరికాదు'

నిర్మల్‌టౌన్: దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పక్కనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గౌరవించకపోవడం సరికాదని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ మండిపడ్డారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మినీట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన ఆర్టికల్ 3 ద్వారానే ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని మంత్రి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జులు మార రాజన్న, బన్సీలాల్ రాథోడ్, ఎస్కే లక్ష్మి, లింగన్న, రాజేశ్వర్, సోమన్న, మంజుల పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో ఏఈ శ్రీనివాస్ వీడీసీ సభ్యులతో కలిసి 100కేవి సామర్థ్యం కల్గిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఏఈ మాట్లాడుతూ లోఓల్టేజీ సమస్య తలెత్తకుండా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు రెమ్మాయి సాగర్, కోశాధికారి కొండ రవి, కార్యదర్శి భూపాల్‌రెడ్డి, పలువురు బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, వినోద్ కుమార్, మల్లయ్య, సాయన్న, భూమేశ్, ఎల్‌ఎం గంగాధర్ పాల్గొన్నారు.

'తొమ్మిదేళ్ల పాలనను ప్రజలకు వివరించాలి'



నిర్మల్‌లో జెండా వందనం చేస్తున్న నాయకులు

భైంసాటౌన్: ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో చేపట్టిన ప్రగతి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు డా పి.రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఓబీసీ మోర్చా జిల్లా పదాధికారుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా ఇన్‌చార్జి మదాసు స్వామియాదవ్, అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింబాద్రి, రావుల పోశెట్టి, నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కడెం: రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ ఉమ్మడి జిల్లా ప్రభారి అల్జాపూర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కొండుకూర్ గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కడెం, దస్తురాబాద్ మండలాల కార్యవర్గ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్, నర్సాగౌడ్ తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: బీజేపీతోనే సామాజిక తెలంగాణ సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ నాయకురాలు, పెంబి జెడ్పీటీసీ జానుబాయి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జగన్నాథ్‌రావుచౌరస్తాలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నాయిని సంతోశ్ ఆధ్వర్యంలో చేపట్టిన జెండా ఆవిష్కరణకు హాజరై మాట్లాడారు. టేకు ప్రకాశ్, బుచ్చన్న, శివ, రవీందర్, రవి, స్వామి, రుస్తుం, కిషన్, పరమేశ్వర్‌గౌడ్, రాకేశ్ పాల్గొన్నారు.

ముధోల్: మండలంలోని గన్నోరా గ్రామంలో శుక్రవారం ఇంటింటికీ బీజేపీ–గడపగడపకూ మోహన్ రావుపటేల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రావుపటేల్ గ్రామస్తుల ఇళ్లకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట పలువురు నాయకులు ఉన్నారు.

వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

నిర్మల్‌ఖిల్లా: వచ్చే ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడకంటి రమాదేవి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రామనాథ్ మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్‌రెడ్డి, మెడిసెమ్మె రాజు, పట్టణ అధ్యక్షుడు సాదం అరవింద్, జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేలు మంగ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నర్సాగౌడ్, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, అంజుకుమార్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నాయుడు మురళి, రవి, కల్పనగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో అవతరణ వేడుకలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో రాష్ట్ర అవతరణ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మంత్రి క్యాంప్ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మినీ ట్యాంక్‌బండ్, మున్సిపల్ కార్యాలయాల్లో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి జాతీయజెండా ఆవిష్కరించారు. అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, బీఆర్‌ఎస్ నాయకులు అల్లోల మురళీధర్‌రెడ్డి, గౌతంరెడ్డి, పాకాల రాంచందర్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రాము, అధికారి విజయ్, సాయికృష్ణ, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి క్యాంప్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఐకేరెడ్డి, నాయకులు

జిల్లా కేంద్రంలోని మంజులాపూర్‌లో కొమురం భీమ్ విగ్రహాన్ని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో ముధోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

సోనియాగాంధీని ఎప్పటికీ మరువం



కడెంలో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నేతలు



నిర్మల్‌లో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కడెం: ప్రత్యేక రాష్ట్రం కలను నెరవేర్చిన సోనియాగాంధీని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుర్గభవాని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు గీతా, నాయకులు మల్లేశ్, వాజీద్ ఖాన్, బబ్లూ తదితరులు ఉన్నారు.

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అవినీతి పతాక స్థాయికి చేరిందన్నారు. బంగారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. న్యాయవాది అల్లూరి మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్, ఎంబడి రాజేశ్వర్, బొంగు రాజు, నిర్మల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్, మోహిన్, గంగాధర్ పాల్గొన్నారు.

ప్రతీ గింజ కొనుగోలు చేస్తాం

కుంటాల: రైతులెవరూ ఆందోళన చెందవద్దని.. ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న పేర్కొన్నారు. కుంటాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధాన్యం తూకం వేసేందుకు బిహారీ కూలీల కొరతతోపాటు లారీల కొరత ఉండడంతో కొనుగోళ్లలో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమేన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారం, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ దత్తాత్రి, ఎంపీటీసీ మధుకర్, తాటి మహేశ్వర్, బుచ్చన్న, వెంకటేష్, గజేందర్, గజేందర్, సాయన్న, సంతోష్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం తనిఖీ..

ఖానాపూర్: కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడకుండా వరిధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఎంపీపీ మోహిద్ అన్నారు. శుక్రవారం మండలంలోని సత్తన్‌పల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీర్ల విజయానంద్, సిబ్బంది రాజు తదితరులున్నారు.

'రాష్ట్ర ప్రభుత్వానికి అర్హత లేదు'

ఖానాపూర్: రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఉత్సవాలు నిర్వహించే నైతిక అర్హత లేదని సీపీఐఎంఎల్(ప్రజా పంథా) ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని విశ్రాంతి భవనం ఆవరణలో పార్టీ సమావేశంలో మాట్లాడారు. ప్రజల అకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వం, 10 ఏళ్లలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసి నియంత పాలన సాగించిందన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందన్నారు. ఈనెల 12న నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే దీక్ష దివస్‌కు ప్రజలు తరలిరావాలన్నారు. అంకుశ్‌రావు, రాజన్న, ఎల్లయ్య, శంకర్, భీంరావు, శ్రీనివాస్, రాము తదితరులున్నారు.

ఉద్యమకారుల సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

భైంసాటౌన్: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ముష్కం రామకృష్ణాగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం బస్టాండ్ ఎదుట అంబేద్కర్ విగ్రహం ముందు తెలంగాణ అమరులకు నివాళులర్పించారు. ఉద్యమంలో అమరులైన భైంసా ప్రాంతవాసుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. శ్రీనివాస్‌రాజు, భీంరావు, గౌతం పింగ్లే, గిరిధర్ తదితరులున్నారు.

భైంసాటౌన్: అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిందని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు డా.ముష్కం రామకృష్ణాగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గౌతమి పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఉద్యమకారులను సన్మానించారు. పుండ్లిక్‌రావు, రవీందర్ తదితరులున్నారు.

కష్టపడి చదవాలి

కుంటాల: విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సర్పంచ్ భోజాబాయి సూచించారు. మండలంలోని పెంచకల్‌పాడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఇటీవల గురుకుల, ఆదర్శ పాఠశాలలకు ఎంపికైన విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో సన్మానించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారిణి లక్ష్మీవిశారద, హెచ్‌ఎం ఎల్లన్న కార్యదర్శి సారిక, అనిత, ఉపాధ్యాయులు ఉమారాణి, అఖిల పాల్గొన్నారు.

ప్రారంభం

లోకేశ్వరం: మండల కేంద్రంలోని పంచాయ తీ కార్యాలయంలో శుక్రవారం కంటివెలుగు వైద్య శిబిరాన్ని జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాం సుందర్ ప్రారంభించారు. వైద్యాధికారి సందీప్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, స ర్పంచ్ సౌజన్య, భోజన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.